క్లుప్తంగా

చిన్నారులు దేవుని స్వరూపులు



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న లూథరన్ చర్చి పాస్టర్లు

చీరాల రూరల్: చిన్నారులు దేవుని స్వరూపులని వారిని దైవ సన్నిధిలో ఎంతో ఆత్మీయంగా పెంచాలని రెవరెండ్ మూకిరి రత్నశేఖర్ అన్నారు. స్థానిక సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చిలో సండే స్కూలు ఆధ్వర్యంలో శుక్రవారం వేసవి బైబిల్ పాఠశాల తరగతులు ప్రారంభించారు. ముందుగా చర్చి పాస్టర్లు రెవరెండ్ కొమ్మిన జోసఫ్ కేరి, అడిషనల్ పాస్టర్ పిల్లి దేవదాసులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రెవరెండ్ రత్నశేఖర్ పాల్గొని మాట్లాడారు. చిన్నారులను అక్కున చేర్చుకుని వారికి ఎంతో ప్రేమతో దేవుని గురించిన విషయాలను బోధించాలని సూచించారు. చర్చి చైర్మన్ దేటా అశోక్ కుమార్ మాట్లాడుతూ వేసవి బైబిల్ పాఠశాల మేనెల 7 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో చర్చి చైర్మన్ దేటా అశోక్ కుమార్, ట్రెజరర్ పేర్లి ఆనంద్ కుమార్, విబిఎస్ డైరెక్టర్, సండేస్కూలు సూపరింటెండెంట్, వివిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి



పోలింగ్ స్టేషన్లను పరిశీలిస్తున్న అడిషినల్ ఎస్పీ విఠలేశ్వర్

చీరాల అర్బన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అడిషినల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్ అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చీరాల నియోజకవర్గంలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను ఆయన పరిశీలించారు. చీరాల ఒన్‌టౌన్, టూటౌన్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో జరిగిన అవాంఛనీయ ఘటనలు దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. లైటింగ్ ఏర్పాటు, క్యూలైన్ల ఏర్పాటు గురించి, బారికేడింగ్ ఏర్పాటు చేయడంపై పోలీసు అధికారులకు సూచనలు చేశారు. అలానే సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం భద్రతను పరిశీలించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయన వెంట చీరాల డీఎస్పీ బీ.ప్రసాద్, చీరాల ఒన్‌టౌన్ సీఐ పి.శేషగిరిరావు, టూటౌన్ సీఐ కె.సోమశేఖర్, సిబ్బంది ఉన్నారు.

వైభవంగా వీరాంజనేయుడి తిరునాళ్లు



అలంకరణలో వీరాంజనేయస్వామి

బల్లికురవ: మండలంలోని పెద అంబడిపూడి గ్రామంలోని చింతతోపులో వేంచేసి ఉన్న వీరాంజనేయుని 41వ వార్షిక తిరునాళ్ల శుక్రవారం వైభవంగా నిర్వహించారు. అర్చకుడు జీ పవన్‌కుమార్‌చే వీరాంజనేయుడికి ఉదయం తమలపాకులతో పూజ, అభిషేకం, అర్చన, ప్రత్యేక అలంకరణ చేపట్టారు. పెద అంబడిపూడి, చిన అంబడిపూడి, గుంటుపల్లి, వల్లాపల్లి, కొమ్మినేని వారిపాలెం గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆలయ సమీపంలో పొంగళ్లు పెట్టి స్వామివారికి నివేదించారు. ఆలయం వద్ద జరిగిన కోలాట ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ చేపట్టారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా బల్లికురవ పోలీసులు శాంతిభద్రతలను పరిరక్షించారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

చినగంజాం: మండలంలోని చినగంజాం సబ్ స్టేషన్ పరిధిలోని రెండు గ్రామాల్లో కరెంటు తీగలకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించే కార్యక్రమంలో భాగంగా కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పీ గణనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. సోపిరాల, మున్నం వారి పాలెం గ్రామాల్లో విద్యుత్ సరఫరాలను శనివారం ఉదయం 8 గంటలు నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన కోరారు.



మోటుపల్లి సచివాలయ పరిధిలో నాడు-నేడుతో నూతన కళ సంతరించుకున్న పాఠశాల భవనం



వలంటీర్ల సేవలను గుర్తించి ప్రశంస పత్రం అందిస్తున్న పర్చూరు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ (ఫైల్)

అటు అభివృద్ధి.. ఇటు సంక్షేమం

- అభివృద్ధి వైపునకు పరుగులు తీస్తున్న చినగంజాం
- మండలంలో 75,824 మంది లబ్ధిదారులకు రూ.269.14 కోట్ల లబ్ధి

చినగంజాం: అభివృద్ధి అంటే బ్యూటీ బిల్డింగులు కావు.. అద్దాల మేడలు కావు. ఆకాశ హార్మ్యాలు హంగులద్ది ప్రజలకు చూపించడం అభివృద్ధి కాదు. పేదల ప్రజలకు కూడు, గుడ్డ, విద్య, వైద్యం, ఆరోగ్యం తదితర మౌలిక వసతులు కల్పించి వారిని అభివృద్ధిలోకి తేవడమే నిజమైన అభివృద్ధి. ఐదేళ్లలో సరిగా ఇదే చేసి చూపించారు సీఎం జగన్ మోహన్‌రెడ్డి. నవరత్నాల సంక్షేమ పథకాలతో పాటు, పలు అభివృద్ధి పనులను రాష్ట్రంలో ప్రవేశపెట్టి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసి చరిత్ర సృష్టించారు సీఎం జగన్. చినగంజాం మండలంలో మొత్తం 12 పంచాయతీలు కాగా 13 సచివాలయాలు ఉన్నాయి. ప్రభుత్వం అభివృద్ధ/పనుల్లో భాగంగా సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, పాల సేకరణ కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లకు నిర్మాణం చేసేందుకు వేల కోట్ల మంజూరు చేసింది. సచివాలయాలకు రూ.43.60 లక్షలు, రైతు భరోసా కేంద్రాలకు రూ 23.94 లక్షలు, హెల్త్ క్లినిక్‌లకు రూ.20.80 లక్షలు మంజూరు చేసింది. వీటిలో 13 సచివాలయ భవనాలు, 13 రైతు భరోసా కేంఒద్రాలు, 12 హెల్త్ క్లినిక్‌ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. వీటిలో ఈ పాటికే మండలంలో 8 సచివాలయాలు, 7 రైతు భరోసా కేంద్రాలు, 6 హెల్త్ క్లినిక్‌లు నిర్మాణాలు పూర్తి చేసుకున్నాయి,

జగనన్న కాలనీల నిర్మాణం..

మండలంలోని 13 సచివాలయాల పరిధిలో 1228 మంది లబ్ధిదారులకు జగనన్న లేఅవుట్లలో ఇంటి స్థలాలతోపాటు గృహాలు మంజూరయ్యాయి. వాటిలో ఇప్పటి వరకు 698 గృహాలు నిర్మాణాలు పూర్తయ్యాయి. మరో 196 గృహాలు నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నాయి. బేస్‌మెంట్ స్థాయిలో మరో 342 ఉన్నాయి. మొత్తం గృహాల లబ్ధిదారులకు రూ 14.10 కోట్లు నిధులు నేరుగా వారి ఖాతాలలో జమ చేశారు.

నాడు–నేడుతో పాఠశాలల అభివృద్ధి..

నాడు–నేడు కార్యక్రమంలో మండలంలో ఫేజ్–1లో 13 పాఠశాలలకు మరమ్మతులు, మౌలిక వసతులు కల్పనకు రూ.3.22 కోట్లు ఖర్చు చేశారు. ఫేజ్–2లో 23 పాఠశాలలకు రూ.3.80 కోట్లు నిధులు మంజూరు కాగా రూ.2.96 కోట్లు ఇప్పటి వరకు ఖర్చు చేసి మెరుగైన వసతులు కల్పించారు. పలు పాఠశాలలు నిర్మాణాలు పూర్తి కావాల్సి ఉంది. నాడు నేడు పథకంతో గతంలో ఉన్న పాఠశాలలు రూపురేఖలు పూర్తిగా మార్చి వేశారు. విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో పాఠశాలలో వసతులు కల్పించారు. నాడు నేడు ద్వారా పాఠశాలలు, ఆస్పత్రులకు గాను రూ.11,72 కోట్లు, గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.1.66 కోట్లు, గ్రామ సచివాలయాల కార్యాలయాల నిర్మాణాలకు రూ.5.50 కోట్లు, పలు రోడ్ల నిర్మాణాలకు రూ.2.26 కోట్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు రూ.1,37 కోట్లు ఖర్చు చేశారు.

నేరుగా లబ్ధిదారుల అకౌంట్లలో..

మండలంలో సంక్షేమ పథకాలకు సంబంధించి డీబీటీ పథకాల ద్వారా 56667 మంది లబ్ధిదారులకు రూ 20.02 కోట్లు, నాన్ డీబీటీ పథకాల ద్వారా 19,157 మంది లబ్ధిదారులకు రూ 68.88 కోట్ల లబ్ధి చేకూరింది. మొత్తం డీబీటీ, నాన్ డీబీటీ పథకాల ద్వారా 75,824 మంది లబ్ధిదారులకు రూ 269.14 కోట్ల లబ్ధి చేకూరింది.

సంక్షేమ పథకాల అమలులో భేష్ అనిపించుకున్న సీఎం..

రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి భేష్ అనిపించుకున్నారు. దేశంలో ఇతర రాష్ట్రాల కూడా ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా ఆయన రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి వారికి ఆదర్శంగా నిలిచారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయం, గ్రామ వలంటీర్ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు వంటి తదితర పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేసేందుకు సిద్ధమైనాయంటే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ఏ విధంగా అమలయ్యాయో అర్థం చేసుకోవచ్చు.

– యడం బాలాజీ, పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి

ఆసరా నా కుటుంబాన్ని కాపాడింది..

సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రవేశపెట్టిన ఆసరా పథకం నా కుటుంబాన్ని ఆర్థికంగా కాపాడింది. ఎన్నికల హామీలో బాగంగా ఆయన స్వయం సహాయక సంఘాలకు తీసుకున్న రుణాలను తిరిగి చెల్లిస్తానని మాట ఇచ్చాడు. సహాయక గ్రూపు ద్వారా రూ.2 లక్షలు రుణం తీసుకున్నాను. ఇప్పటి వరకు ఏడాదికి రూ. 50 వేలు చొప్పున 4 విడతలుగా తీసుకున్న నగదు మొత్తం సీఎం చెల్లించాడు. అదే విధంగా నాకు జగనన్న ఇల్లు మంజూరు అయింది. ఆయన నా కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్న దేవుడు.

– పర్వతరెడ్డి శివపార్వతి, సోపిరాల



చినగంజాం-2 సచివాలయ పరిధిలో నిర్మాణం చేసుకున్న ప్రభుత్వ భవనాలు

పథకం	లబ్ధిదారులు	లబ్ధి (రూ.కోట్లలో)
అమ్మఒడి	4227	20.90 కోట్లు
జగనన్న విద్యాదీవెన	2367	7.87 కోట్లు
జగనన్న వసతి దీవెన	1820	3.36 కోట్లు
రైతు భరోసా	3137	17.17 కోట్లు
క్రాప్ ఇన్సూరెన్స్	62	54.08 లక్షలు
సున్నావడ్డీ పంట రుణాలు	608	18.23 లక్షలు
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	181	17.02 లక్షలు
మత్స్యకార భరోసా	1988	5.31 కోట్లు
వైఎస్సార్ పెన్షన్ కానుక	6297	68.76 కోట్లు
వైఎస్సార్ చేయూత	1928	10.34 కోట్లు
వైఎస్సార్ ఆసరా	7959	31.69 కోట్లు
వైఎస్సార్ సున్నా వడ్డీ	9609	5.82 కోట్లు
వైఎస్సార్ కాపు నేస్తం	475	2.26 కోట్లు
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	935	2.73 కోట్లు
వైఎస్సార్ కళ్యాణమస్తు	7	6 లక్షలు
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	1304	6.48 కోట్లు
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	868	64.27 లక్షలు
హౌసింగ్	808	11,.79 కోట్లు
వైఎస్సార్ బీమా	99	1.74 కోట్లు
వైఎస్సార్ వాహనమిత్ర	250	78.60 లక్షలు
వైఎస్సార్ చేదోడు	153	38.00 లక్షలు
కోవిడ్ సాయం	10277	1.13 లక్షలు
జగనన్న తోడు (వడ్డీ)	1308	5.91 లక్షలు
మొత్తం	56667	200.26 కోట్లు
నాన్ డీబీటీ		
ఇళ్ల స్థలాలు	1366	37.39 కోట్లు
విద్యా కానుక	2985	2.26 కోట్లు
ట్యాబ్‌లు	398	56.85 లక్షలు
జగనన్న తోడు (రుణాలు)	2088	4.05 కోట్లు
గోరుముద్ద	3008	3.19 కోట్లు
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	2687	5.56 కోట్లు
రైస్ కార్డు	5523	13.42 కోట్లు
కంటి వెలుగు	1102	2.40 కోట్లు
మొత్తం	19,157	68.88 కోట్లు

సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ



ర్యాలీలో పాల్గొన్న జనం

- అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ
- ఇంకొల్లు మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

ఇంకొల్లు (చినగంజాం): ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కారానికి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పర్చూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు ఆధ్వర్యంలో మండలంలోని అంకిరెడ్డిపాలెం, ఇడుపులపాడు, సూదివారిపాలెం,నాగండ్ల ఎస్సీ కాలనీలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఇంకొల్లు మండలంలో అన్ని గ్రామాల్లో స్థానికంగా పలు సమస్యలు నెలకొని ఉన్నాయని వాటిని పరిష్కరించేదుకు చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. మే 13న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో పర్చూరు నియోజక వర్గంలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని, శాసనసభ్యుడిగా తనను ఎన్నుకుంటే ఓటర్ల రుణం తీర్చుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం స్థానిక సమస్యలను గాలికొదిలేసిందన్నారు. రాబోయేది జగన్ ప్రభుత్వమేనని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని, పర్చూరు శాసనసభకు ఎన్నుకుంటే అభివృద్ధి మరింత జరిపేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాల్లో గడప గడపకు వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పీ రామస్వామి రెడ్డి, కోటిరెడ్డి, భవనం శివరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, యర్రం పిచ్చిరెడ్డి, బండారు జక్రయ్య, స్వామిరెడ్డి, గుంజిబాబు, కందిరాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పర్చూరులో తెలుగుదేశానికి భారీ షాక్



టీడీపీని వీడి వైఎస్సార్ సీపీ చేరిన మహిళా నాయకులు, కార్యకర్తలు



ప్రచారం చేస్తున్న యడం బాలాజీ కుమార్తెలు హిమశ్రీనిత్య, హన్సిక శ్రీనిధి

- యడం హరిత సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన 20 టీడీపీ కుటుంబాలు

పర్చూరు (చినగంజాం): పర్చూరులో టీడీపీ భారీ షాక్ తగిలింది. పర్చూరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి యడం బాలాజీ సతీమణి యడం హరిత సమక్షంలో స్థానిక ఇందిరా కాలనీకి చెందిన టీడీపీకి చెందిన 20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఆమె పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. శుక్రవారం పర్చూరులోని 14,15 వార్డుల్లో ఆమె తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మే 13వ తేదీన నిర్వహించే ఎన్నికలలో బాలాజీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో కప్పిరి నాగులు, కప్పిరి పోలేరు, నీలం కోటమ్మ, నీలం దేవి, నీలం ఆది, తిరుపతి నాగేశు, తిరుపతి దుర్గా, తిరుపతి లావణ్య, తిరుపతి అనూష, కర్నెపాటి పేరమ్మ, కర్నెపాటి సుబ్బారావు, కప్పం శ్రీను, కప్పం తిరుపతమ్మ, కప్పం వాసు, కప్పం భవాని, సుజాతలు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లా అంజమ్మ, మాజీ ఎంపీపీ కోట హరిప్రసాద్, నా.యకులు తులసి నాగమణి, ఒగ్గిశెట్టి ప్రసాద్, గాదె సురేష్, ఒట్టెం విజయ, కఠారి అప్పారావు, తులసి శివనాగేశ్వరావు, గాజుల రమేష్, షేక్ అహ్మద్ బాషా, లంకా శివ, ఆకుల హేమంత్, షేక్ కాలేషా, కఠారి ప్రసన్న, కంచెనపల్లి రమేష్, షేక్ బాజీ, షేక్ జిన్నా తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రతిష్ఠలో పాల్గొన్న కరణం వెంకటేష్



గ్రామస్తులతో మాట్లాడుతున్న అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

చీరాల టౌన్: మండలంలోని కావూరివారిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. పండితుల మంత్రోచ్ఛరణలతో వీరబ్రహ్మేంద్రస్వామి వారి ప్రతిష్ఠ ఉత్సవాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాల అనంతరం ఆలయ ప్రతిష్ఠను చేశారు. వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవంలో నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పండితులు ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందించారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడుతూ కావూరివారిపాలెం గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ఉండి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని ప్రతిష్ఠించుకోవడం శుభపరిణామమన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక జీవితాన్ని గడపాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు అంకాళరెడ్డి, కార్పోరేషన్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు, ఆర్‌బీకే చైర్మన్ కె.రమణారెడ్డి, పార్టీ నాయకులు ఎం.రత్నారెడ్డి, పిట్టు నాగిరెడ్డి, సీహెచ్.శ్రీనివాసరావు, యదలారెడ్డి, హరిబాబు, దేవదాసు, చిన్న, అంకిరెడ్డి, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్‌కే ఓటెయ్యాలి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బాలాజీ సోదరి యడం లక్ష్మి

- ఎన్నికల ప్రచారంలో అసెంబ్లీ అభ్యర్థి బాలాజీ సోదరి యడం లక్ష్మి

మార్టూరు: ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీకి ఓటు వేసి యడం బాలాజీని భారీ ఆధిక్యతతో గెలిపించాలని యడం బాలాజీ సోదరి యడం లక్ష్మి పిలుపునిచ్చారు. స్థానిక రాంజనార్దన్ కాలనీలో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె కాలనీ వాసులతో మాట్లాడారు.

తమ కుటుంబాలకు మేలు జరిగిన ప్రతి ఒక్కరూ మరోసారి సీఎంగా జగన్ మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని ఆమె అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా యడం బాలాజీని, ఎంపీగా నందిగం సురేష్‌ను మే 13వ తేదీ జరుగనున్న ఎన్నికల్లో సీలింగ్ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈసందర్భంగా ఆమె స్థానిక నాయకులతో కలిసి సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికీ తిరిగి పంచుతూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యడం బాలాజీ సోదరుడు యడం దీపక్, మండల కన్వీనరు పఠాన్ కలేషావలి, అడగా గంగయ్య, గడ్డం మస్తాన్ వలి, చిమ్మిరిబండ శ్రీను, అట్లూరి సుకుందరావు, అట్లూరి వెంకయ్య, జాన్‌పాల్, చిన్న వెంకటేశ్వర్లు, కొండ మస్తాన్, సులేమాన్, చాపర్ల ఆంజనేయులు, రాజానాయక్, రషీద్, కొమ్మెర సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనపై ప్రజల్లో సంతృప్తి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి

- ఎన్నికల ప్రచారంలో పానెం ఆదిలక్ష్మి

జే.పంగులూరు: ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని.. ఏ గ్రామానికి వెళ్లిన లబ్ధిదారులు తాము ఆనందంగా ఉన్నామని చెప్పుండటమే ఇందుకు నిదర్శనం అని అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి సతీమణి పానెం ఆదిలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని బూదవాడ గ్రామంలో శుక్రవారం ఆదిలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈప్రచారంలో గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గ నుంచి చిన హనిమిరెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం తమకు మంచి చేస్తుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించి కరపత్రాలు పాంప్లేట్లు అందించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు, వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ బిజ్జ శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ తేళ్ల నాగమమ్మ, గ్రామ సర్పంచ్ ఇస్తర్ల మార్తమ్మ, గ్రామ ఉపసర్పంచ్ గాదె బ్రహ్మారెడ్డి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

శింగరకొండ దర్శిని

అద్దంకి: క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, జ్యేష్ఠ నక్షత్రం, చవితి తిథి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర శుక్రవారం తెలిపారు. క్షేత్రప్రాధాన్యం ఉన్న శనివారం ఆంజనేయస్వామికి ఇష్టమైన ఆకుపూజ చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని చెప్పారు. ఈ సందర్భంగా ఉదయం బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు సువర్చలా సహిత దక్షిణాభిముఖ ప్రసన్నాంజనేయస్వామి ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

